ఈనాడు
epaper.eenadu.net

# ఎంఐజీ ప్లాట్లకు 500 దాటిన దరఖాస్తులు

**అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే:** గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని నవులూరులో నిర్మించ తలపెట్టిన జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ఎంఐజీ ప్లాట్ల కోసం దరఖాస్తులు బుధవారం నాటికి 500 దాటాయి. 81 ఎకరాల్లో ఎంఐజీ ప్లాట్లతో నిర్మిస్తున్న ఈ టౌన్ షిప్‌లో 200 చదరపు గజం విస్తీర్ణంలో ఎంఐజీ-2 కేటగిరిలో 239 ప్లాట్లు, 240 చదరపు గజాల విస్తీర్ణంలో ఎంఐజీ-3 కేటగిరిలో 289 ప్లాట్లు కలిపి మొత్తంగా 528 ప్లాట్లను నిర్మించనున్నారు. సాలీనా రూ.18లక్షల కన్నా తక్కువ ఆదాయం ఉన్న మధ్య తరగతి వర్గాల వారి కోసం నిర్మిస్తున్న ఈ ప్లాట్లలో చదరపు గజం రూ.17499గా నిర్ణయించారు. ఈ ప్లాట్ల కోసం ఈ నెల 11న ఆన్‌లైన్ విధానం లోనూ, నేరుగా సీఆర్‌డీఏ కార్యాలయం వద్ద ప్రారంభించిన బుకింగ్ ప్రక్రియలో ఇప్పటి వరకు (19వ తేది సాయంత్రం 5 గంటల సమయానికి) 500 దరఖాస్తులు అందినట్లు సీఆర్‌డీఏ అధికారులు ప్రకటించారు. బుకింగ్ జరిగిన వాటిలో 240 చదరపు గజాల విస్తీర్ణ ప్లాట్లు 238 బుకింగ్ జరగ్గా, 200 గజాల ప్లాట్లు 262 బుక్ అయినట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు ప్రాంతాల్లో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ ఎంఐజీ ప్లాట్ల నిర్మాణ ప్రక్రియ జరగనుండగా నవులూరు ప్రాంత ప్లాట్ల లేఅవుట్‌కు విశేష ఆదరణ ప్రజల నుంచి లభిస్తోందని, ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ వచ్చే నెల 10వ తేదీ వరకు జరుగుతుందని సీఆర్‌డీఏ అధికారులు తెలిపారు.

Date : 20/01/2022
EditionName : ANDHRA PRADESH PageNo :

ఈనాడు
epaper.eenadu.net

# ఎంఐజీ ప్లాట్లకు 500 దాటిన దరఖాస్తులు

**అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే:** గుంటూరు జిల్లా మంగళగిరి సమీపంలోని నవులూరులో నిర్మించ తలపెట్టిన జగనన్న స్మార్ట్ టౌన్ షిప్ ఎంఐజీ ప్లాట్ల కోసం దరఖాస్తులు బుధవారం నాటికి 500 దాటాయి. 81 ఎకరాల్లో ఎంఐజీ ప్లాట్లతో నిర్మిస్తున్న ఈ టౌన్ షిప్‌లో 200 చదరపు గజం విస్తీర్ణంలో ఎంఐజీ-2 కేటగిరిలో 239 ప్లాట్లు, 240 చదరపు గజాల విస్తీర్ణంలో ఎంఐజీ-3 కేటగిరిలో 289 ప్లాట్లు కలిపి మొత్తంగా 528 ప్లాట్లను నిర్మించనున్నారు. సాలీనా రూ.18లక్షల కన్నా తక్కువ ఆదాయం ఉన్న మధ్య తరగతి వర్గాల వారి కోసం నిర్మిస్తున్న ఈ ప్లాట్లలో చదరపు గజం రూ.17499గా నిర్ణయించారు. ఈ ప్లాట్ల కోసం ఈ నెల 11న ఆన్‌లైన్ విధానంలోనూ, నేరుగా సీఆర్‌డీఏ కార్యాలయం వద్ద ప్రారంభించిన బుకింగ్ ప్రక్రియలో ఇప్పటి వరకు (19వ తేది సాయంత్రం 5 గంటల సమయానికి) 500 దరఖాస్తులు అందినట్లు సీఆర్‌డీఏ అధికారులు ప్రకటించారు. బుకింగ్ జరిగిన వాటిలో 240 చదరపు గజాల విస్తీర్ణ ప్లాట్లు 238 బుకింగ్ జరగ్గా, 200 గజాల ప్లాట్లు 262 బుక్ అయినట్లు అధికారులు వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఆరు ప్రాంతాల్లో జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ ఎంఐజీ ప్లాట్ల నిర్మాణ ప్రక్రియ జరగనుండగా నవులూరు ప్రాంత ప్లాట్ల లేఅవుట్‌కు విశేష ఆదరణ ప్రజల నుంచి లభిస్తోందని, ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ వచ్చే నెల 10వ తేదీ వరకు జరుగుతుందని సీఆర్‌డీఏ అధికారులు తెలిపారు.

Date : 20/01/2022 EditionName : ANDHRA PRADESH( GUNTUR CITY )
PageNo :

# జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్‌కు భూముల పరిశీలన

**విజయవాడరూరల్:** రాష్ట్ర ప్రభుత్వం మధ్య తరగతి కుటుంబాలకు ఇళ్ల స్థలాలను సమకూర్చేందుకు తలపెట్టిన జగనన్న స్మార్ట్ టౌన్‌షిప్ ఏర్పాటుకు రాయనపాడు గ్రామంలో భూములను సీఆర్డీఏ కమీషనర్ విజయకృష్ణణ్, ఎంఐజీ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి బసంత్ రైతులతో కలిసి బుధవారం పరిశీలించారు. రైతులు సహృదయంతో ప్రభుత్వానికి భారంలేని ధరలకు భూములను ఇస్తే 100 ఎకరాల్లో జగనన్న స్మార్ట్‌టౌన్‌షిప్ ఏర్పాటు చేస్తామని అధికారులు తెలిపారు. ఎంత ధరకు భూములను ఇస్తారని సీఆర్డీఏ కమిషనర్ విజయకృష్ణణ్ స్థానిక నాయకుడు కాటంనేని పూర్ణచంద్రరావును అడిగారు. గ్రామంలో అందరూ చిన్న, సన్నకారు రైతులని.. వారితో సమావేశం ఏర్పాటు చేసి వివరాలను తెలియజేస్తామని పూర్ణచంద్రరావు చెప్పారు. ఔటర్ రింగ్ రోడ్డుకు పడమర వైపున జగనన్న స్మార్ట్‌టౌన్‌షిప్ ఏర్పడటానికి రైతులు సహకరిస్తే గ్రామానికి మంచి భవిష్యత్ ఉంటుందని అధికారులు పేర్కొన్నారు. గ్రామస్తులు పోలసాని పాపారావు, సత్యనారాయణ, నరసింహారావు, మండల తహసీల్దార్ బి.సాయిశ్రీనివాసనాయక్, సీఆర్డీఏ అధికారులు పాల్గొన్నారు.



**భూములను పరిశీలిస్తున్న సీఆర్డీఏ కమిషనర్ విజయకృష్ణణ్, బసంత్**

సాక్షి SAKSHI TELUGU DAILY Thu, 20 January 2022
https://epaper.sakshi.com/c/65712904